GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
T MEDIA
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 7 | సంచిక : 222 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 03-02-2025 | పేజీలు : 4

## అండర్-19 మహిళల జట్టుకు సీఎం రేవంత్ అభినందనలు



**టీ మీడియా,ఫిబ్రవరి 2, హైదరాబాద్:** రెండోసారి అండర్-19 మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకున్న టీమిండియా జట్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఫైనల్ మ్యాచ్ లో అద్భుతమైన ఆటతో టీమిండియా అమ్మాయిల జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషని ప్రత్యేకంగా ప్రశంసించారు.గొంగడి త్రిష లాంటి క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. మరింతగా రాణించి భవిష్యత్తులో టీమిండియా సీనియర్ జట్టులో చోటు దక్కించుకోవాలని ఆకాంక్షించారు. అద్భుతమైన క్రీడా నైపుణ్యమున్న యువతీ యువకులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్ 'ఈగిల్' గ్రూప్ ఏర్పాటు



## ఢిల్లీ ఎన్నికల వేళ కీలక నిర్ణయం

**టీ మీడియా,ఫిబ్రవరి 2, ఢిల్లీ :**లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఈగిల్ గ్రూప్‌ను ఏర్పాటు చేసింది. 8 మంది ముఖ్య నాయకులు, నిపుణులతో కూడిన ఈ గ్రూపులో అజయ్ మాకెన్, దిగ్విజయ్ సింగ్, అభిషేక్ సింఘ్వీ, పవన్ ఖేడాతో సహా పలువురు ముఖ్య నేతలను కాంగ్రెస్ చేర్చుకుంది. పార్టీకి చెందిన ఈగల్ బృందం మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై పోస్ట్‌మార్టమ్ చేసి సవివరమైన నివేదికను సిద్ధం చేసి పార్టీ హైకమాండ్‌కు సమర్పించనుంది.భారత ఎన్నికల సంఘం స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించేందుకు తక్షణమే అమల్లోకి వచ్చేలా నాయకులు, నిపుణులతో కూడిన సాధికారిక కార్యవర్గాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఏర్పాటు చేశారని పార్టీ జారీ చేసిన లేఖలో పేర్కొంది. ఈ కమిటీ మొదట మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అవకతవకలను గుర్తించనుంది. వీలైనంత త్వరగా హైకమాండ్‌కు సమగ్ర నివేదికను సమర్పించనుంది.దీంతో పాటు ఇతర రాష్ట్రాల్లో గతంలో జరిగిన ఎన్నికలను కూడా ఈగిల్ విశ్లేషించి రానున్న ఎన్నికలను, దేశంలో నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను చురుగ్గా పర్యవేక్షించి నివేదికలు సిద్ధం చేసి హైకమాండ్‌కు పంపనుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు కూడా చేశారు. దీనిపై ఎన్నికల సంఘం కూడా స్పందించింది.

### ఈ 8 మందికి గ్రూప్‌లో చోటు

అజయ్ మాకెన్,దిగ్విజయ్ సింగ్,అభిషేక్ సింఘ్వీ,ప్రవీణ్ చక్రవర్తి,పవన్ ఖేడా,గుర్దీప్ సింగ్ సప్పల్,నితిన్ రౌత్,చల్లా వంశీ చంద్ రెడ్డి,గతేడాది చివర్లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో ఒకవైపు బీజేపీ, షిండే గ్రూపునకు చెందిన శివసేన, అజిత్ పవార్ గ్రూపునకు చెందిన ఎన్సీపీతో కూడిన అధికార కూటమి ఉంది. మరో వైపు మహావికాస్ అఘాడి బరిలో నిలిచింది. ఇందులో కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన, శరద్ పవార్ కు చెందిన ఎన్ సి పి ఉన్నాయి. ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించడం, దాని మిత్రపక్షాలు ఎన్నికల్లో విజయం సాధించడంతో గెలుపుపై ??ఆశలు పెట్టుకున్న ప్రత్యర్థులు షాక్‌కు గురయ్యారు. ఎన్నికల తర్వాత ప్రతిపక్షాలన్నీ 50 సీట్ల మార్కును కూడా చేరుకోలేకపోయాయి. చాలా స్థానాల్లో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని గతంలో కాంగ్రెస్ కూడా ఈవీఎంలపై ప్రశ్నలు సంధించింది. అయితే ఈ ఆరోపణలన్నింటిపై ఎన్నికల సంఘం ఒక్కొక్కటిగా స్పందిస్తూ.. పార్టీకి సలహాలు కూడా ఇచ్చింది. ప్రస్తుతం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఫిబ్రవరి 5న ఓటింగ్, ఫిబ్రవరి 8న ఫలితాలు వెల్లడికానున్నాయి. అందుకే ఫలితాలకు ముందే పార్టీ ఈగిల్ గ్రూప్‌ని ఏర్పాటు చేసింది.

# బాలయ్య, భువనేశ్వరి మధ్య నలిగిపోతున్నా

## చంద్రబాబు చలోక్తి



**టీ మీడియా,ఫిబ్రవరి 2, హైదరాబాద్:** సినీనటుడు నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాలయ్యకు అభినందనలు తెలుపుతూ ఆయన సోదరి, సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం రాత్రి హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకకు సీఎం చంద్రబాబు హాజరైన బాలకృష్ణతో తనకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.

ఇద్దరి మధ్య నలిగిపోతున్నా ఒక పక్కన బాలయ్య, మరోపక్కన అంతే పవర్‌ఫుల్ భువనేశ్వరి ఉన్నారని, ఇద్దరి మధ్య ఇప్పుడు నేను నలిగిపోతున్నా అంటూ నవ్వులుపూయించారు. వీరిద్దరి మధ్య ఉంటే చాలా ప్రమాదమని, నిన్నటి వరకూ అల్లరి బాలయ్య ఇప్పుడు పద్మభూషణ్ బాలయ్య అయ్యారని కొనియాడారు. దేశం గర్వించదగ్గ బిడ్డ, తమ కుటుంబంలో ఇలాంటి అవార్డు రావడం ఇదే తొలిసారి అని సీఎం చంద్రబాబు అన్నారు.

నాకంటే నాలుగేళ్లు సీనియర్ కుటుంబ సభ్యులందరం ఎంతో గర్వపడుతున్నామని, ఇది కేవలం స్టార్టింగ్? మాత్రమేనని వ్యాఖ్యానించారు. ఇదొక అన్‌స్టాపబుల్ జర్నీ అని, ప్రతి ఒక్కరూ జీవితంలో అత్యున్నత శిఖరాలను అందుకోవాలనుకుంటారని అన్నారు. చాలా మంది ఒకే రంగంలో రాణిస్తుంటారని, కానీ బాలయ్య మాత్రం వివిధ రంగాల్లో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. 1974లో తొలిసారి బాలకృష్ణ సినిమాల్లోకి వచ్చారని, 1978లో తాను తొలిసారి ఎమ్మెల్యే అయ్యానని గుర్తు చేసుకున్నారు. తన నాకంటే బాలయ్య నాలుగేళ్లు సీనియర్ అని చంద్రబాబు చెప్పారు.

పైకి అల్లరిగా కనిపిస్తారు కానీ ఎన్టీఆర్ చరిత్ర సృష్టించారంటే పట్టుదల, క్రమశిక్షణతోనే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. బాలయ్య పైకి అల్లరిగా కనిపిస్తారు కానీ లోపల మాత్రం ఎంతో క్రమశిక్షణ ఉందని చెప్పారు. ఒక్కోసారి 3 గంటలకే నిద్రలేచి పూజలు చేస్తారని, దానిని చూస్తే తనకే ఆశ్చర్యం వేస్తుందని వెల్లడించారు. అలాంటివి తన వల్ల కాదని, 50 ఏళ్లుగా సినిమాల్లో ఎవర్‌గ్రీన్ హీరోగా రాణిస్తున్నారని కొనియాడారు. నేటితరం దర్శకులతో కలిసి విభిన్నమైన చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నారన్న చంద్రబాబు, బాలయ్యలో గొప్ప మానవతావాది ఉన్నారని తెలిపారు.

అద్భుతమైన బావమరిది క్యాన్సర్ ఆస్పత్రి బాధ్యతలు బాలకృష్ణ స్వీకరించిన తర్వాత దేశంలోని గొప్ప ఆస్పత్రుల్లో ఒకటిగా పేరు సొంతం చేసుకుందని గుర్తుచేశారు. అందుకు గర్వపడుతున్నానన్న చంద్రబాబు, ముచ్చటగా మూడోసారి బాలయ్య ఎమ్మెల్యే అయ్యారన్నారు. బాలకృష్ణ ఎంత ఎమోషనల్‌గా ఉంటాడో, అంత మంచి మనిషి అని చెప్పారు. తనకొక అద్భుతమైన బావమరిది దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తమన్, గోపీచంద్ మలినేని వంటి సినీ ప్రముఖులు పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడుతో ఫొటోలు దిగారు. వీటిని సోషల్‌మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు.

## వరల్డ్ కప్‌లో అదరగొట్టిన...

# తెలుగమ్మాయి త్రిష

**- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్**

**-ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డు**



**టీ మీడియా,ఫిబ్రవరి 2,హైదరాబాద్ బ్యూరో :** అండర్- 19 టీ20 వరల్డ్ కప్ ఛాంపియన్‌గా టీమ్ ఇండియా మహిళల జట్టు అవతరించింది. తెలుగు అమ్మాయి గొంగడి త్రిష బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణించి జట్టు విజయం కీలక పాత్ర పోషించింది. 44 పరుగుల చేసిన ఆమె, బౌలింగ్‌లోనూ మూడు వికెట్లు పడగొట్టింది. ఈ క్రమంలో త్రిషకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' సహా 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డు దక్కింది.

**మిథాలీ రాజ్ నా రోల్ మోడల్ :** త్రిష అండర్- 19 టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ అనంతరం త్రిష మాట్లాడింది. మిథాలీ రాజ్ తనకు రోల్ మోడల్ అని వెల్లడించింది. తనకు సహకరించిన టీమ్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేసింది. ప్రతి అండర్- 19 వరల్డ్ కప్ భారత్‌తోనే ఉండాలన్నది తన కోరికని పేర్కొంది. యంగ్ క్రికెటర్లకు అదే చెప్తానని వెల్లడించింది. "నా తండ్రికి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును అంకితం చేస్తున్నాను. నన్ను నేను ఎప్పుడూ ఆల్ రౌండర్‌గా భావిస్తాను. దేశం తరపున ఆడటం, మరిన్ని మ్యాచ్‌లు గెలవడమే నా లక్ష్యం. నా బలం మీద నేనెప్పుడూ దృష్టిసారిస్తాను. ఈరోజు కూడా అదే పని చేశాను"అని త్రిష వ్యాఖ్యానించింది.

మరో రికార్డు త్రిషకు దాసోహంకాగా, గొంగడి త్రిష ఈ టోర్నీలో 309 పరుగులు చేసింది. ఈ క్రమంలో అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్?లో ఒకే ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్?గా రికార్డుకెక్కింది. ఈ ఘనత ఇప్పటివరకు టీమ్ ఇండియా ప్లేయర్ శ్వేతా సెహ్రావత్ పేరిట ఉండేది.

**మన తెలుగమ్మాయే :** తెలంగాణాలోని భద్రాచలానికి చెందిన త్రిష గత కొంత కాలంగా అంతర్జాతీయ స్థాయిలో స్థిరంగా రాణిస్తోంది. ప్రపంచకప్‌నకు ముందు జరిగిన ఆసియాకప్ లో 5 మ్యాచుల్లో 53 సగటుతో 159 రన్స్ చేసి టాప్ స్కోరర్?గా నిలిచింది. ఈ ఫామ్‌నే తాజా ప్రపంచకప్ లోనూ కొనసాగించింది. ఏడు మ్యాచుల్లో ఏకంగా 309 పరుగులు బాదింది. అలాగే ఏడు వికెట్లు సైతం తీసింది. దీంతో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' సహా 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డులు దక్కాయి.

నేను భేటీలో పాల్గొనలేదు 3లో..

## నకిలీ విలేకరుల ముఠా హల్ చల్

**- సీఐకే టోకరా - పోలీసుల అదుపులో ముఠా సభ్యుడు**




**టీ మీడియా,ఫిబ్రవరి 2,మిర్యాలగూడ :** నల్గొండ జిల్లా మిర్యాలగూడలో గత కొంతకాలంగా పోలీసులే లక్ష్యంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతూ హల్‌చల్ చేస్తున్న నకిలీ విలేకరుల ముఠాలోని ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మీ అక్రమాలు బయటపెడతామంటూ ఓ సీఐ స్థాయి అధికారిని బెదిరించి 5 లక్షలు డిమాండ్ చేశారు నకిలీ విలేకరులు. వారి ఆగడాలు తట్టుకోలేక సదరు సీఐ తన మిత్రుడి ద్వారా లక్షా 10 వేల రూపాయలు ఇచ్చినట్లు సమాచారం. ఐనప్పటికీ ఆగకుండా మిగతా 4 లక్షలు ఇవ్వాలంటూ తన కుటుంబాన్ని వేధించడంతో సీఐ ఉన్నతాధికారులను ఆశ్రయించారు.

**పోలీసుల అదుపులో ముఠా సభ్యుడు**

బాధిత అధికారి ఫిర్యాదుతో నకిలీ విలేకరిని పోలీసులు అదుపులోకి తీసుకుని మరికొందరు ముఠా సభ్యుల కోసం గాలించారు. ఈ ముఠాపై గతంలోనూ కేసులున్నట్లు గుర్తించిన పోలీసులు మిర్యాలగూడ రూరల్ స్టేషన్‌లో 4 కేసులు నమోదు చేశారు. నకిలీ విలేకరి అరెస్టు విషయం బయటకు పొక్కడంతో వారి బాధితులు మరికొంతమంది బయటకు వస్తున్నట్లు సమాచారం.

## 4న తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

**-కులగణన నివేదికపై చర్చ**

**టీ మీడియా,ఫిబ్రవరి 2,హైదరాబాద్ బ్యూరో:**తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం జెట్ స్పీడ్‌తో కదులుతోంది. కీలకమైన బీసీ రిజర్వేషన్లను తేల్చే అంశాన్ని చివరి అంఖానికి చేరింది. ఫిబ్రవరి 4న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. కులగణన నివేదికపై చర్చించనుంది కేబినెట్. అదేరోజు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది.సభలో కులగణన నివేదికపై స్వల్పకాలిక చర్చ నిర్వహిస్తారు. ఇప్పటికే కేబినెట్ సబ్‌కమిటీకి కులగణణ నివేదిక అందింది. బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఒక నిర్ణయం తీసుకుని, పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రేవంత్‌రెడ్డి సర్కార్ యోచిస్తుంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపే అవకాశం ఉంది.కులగణన సర్వేలో 55.85 శాతంగా బీసీలు ఉన్నాట్లు తేల్చారు. కొత్త లెక్కల ప్రకారం పథకాలు, రిజర్వేషన్ల అమలుకు సన్నాహాలు చేస్తున్నారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా.. రిజర్వేషన్ల అమలుకు కసరత్తు చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. బీసీలకు 40 శాతం కోటా పెంచుతామని ఎన్నికల టైమ్‌లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. మొత్తం 50 రోజుల పాటు కులగణన సర్వే నిర్వహించారు. సర్వేలో లక్షా 3,889 మంది అధికారులు పాల్గొన్నారు. 96.9శాతం కుటుంబాలను సర్వే చేశారు అధికారులు. సర్వేలో 3 కోట్ల 54 లక్షల మంది తమ వివారాలను వెల్లడించారు. 3.1శాతం సర్వేలో పాల్గొనలేదని కమిషన్ రిపోర్టులో పేర్కొంది. ఫిబ్రవరి 5న మధ్యాహ్నం తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం కానుంది. సభలో కులగణన నివేదిక ప్రవేశపెట్టనుంది ప్రభుత్వం. నివేదికపై చర్చ అనంతరం సభ ఆమోదం తెలపనుంది.మార్చి 5 నుంచి ఇంటర్, మార్చి 17 నుంచి పదోపరీక్షల షెడ్యూల్ ఉంది. పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరిలో నిర్వహిస్తే పరీక్షల నిర్వహణకు ఏమైనా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందా? అనే కోణంలో ప్రభుత్వం అంచనా వేస్తోంది. అయితే స్థానిక ఎన్నికలతో ఇంటర్?పరీక్షలకు పెద్దగా ఇబ్బంది ఉండదని, పదో తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి జరగనున్నందున ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు పెడితే సమస్య లేదని అధికారులు సీఎంకు రేవంత్‌కు సూచించినట్లు సమాచారం.



## లక్ష డప్పులు వేల గొంతులు కర పత్రాల ఆవిష్కరణ

**టి మీడియా, ఫిబ్రవరి 2, పినపాకప్రతినిధి:**హైదరాబాదులో ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం కరపత్రాలను అశ్వాపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నలగట్ల సత్య ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ,మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావటం ఆనందంగా ఉందని, ఆయనకు చరవాణిలో శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈసంపల్లి కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7న తలపెట్టిన లక్ష డప్పుల వేల గొంతులలి కార్యక్రమానికి కదం తొక్కాలని ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి రిజర్వేషన్ల ఫలాలను ఒక సామాజిక వర్గం వారే లబ్ధి పొందుతూ వచ్చారన్నారు. ఈ రిజర్వేషన్లు మాల, మాదిగల పంచాయతీ కాదని, 59 కులాలకు సంబంధించిందని అన్నారులిఈ కార్యక్రమంలో సుంచు రామ్మూర్తి, గద్దల రామకృష్ణ, మిర్యాల వెంకన్న ,మడిపల్లి రమేష్, కొమ్ము రాంబాబు, శెట్టిపల్లి శేఖర్,ములకలపల్లి గోపీనాథ్, బాలకృష్ణ గొల్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొంగిడి త్రిష తెలంగాణకు గర్వ కారణం

**-పర్వతనేని వరప్రసాద్**

**టీ మీడియా, ఫిబ్రవరి 2,అశ్వారావుపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్లో టీమిండియా అద్భుతమైన విజయాన్ని సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.భారత్ యువ క్రికెటర్లు ప్రదర్శించిన అసాధారణ ప్రతిభ క్రీడాస్ఫూర్తి దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఫైనల్ మ్యాచ్లో ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వాసి గొంగిడి త్రిష అద్భుతంగా రాణించిందని, ఫైనల్ మ్యాచ్ లో 3 వికెట్స్ తీయడం తో పాటు 44 పరుగులు చేసిన ఆమె ప్రదర్శన మన తెలంగాణకు గర్వకారణమని పర్వతనేని వరప్రసాద్ ప్రశంసించారు.



భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, అంతర్జాతీయ స్థాయిలో భారత మహిళా క్రికెట్‌ను మరింత ఎదిగించేందుకు త్రిష వంటి యువ క్రీడాకారిణులు ప్రేరణగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. భారత యువ మహిళా జట్టు వరుసగా రెండోసారి అండర్-19 వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకోవడం యువ క్రీడాకారిణుల అంకితభావం, కోచింగ్ స్టాఫ్ కృషి, బీసీసీఐ సహాయ సహకారాలు ప్రశంసనీయమని పర్వతనేని వరప్రసాద్ పేర్కొన్నారు. ఈ ఘన విజయం భారత క్రికెట్ అభివృద్ధిలో మైలురాయిగా నిలిచిపోతుందని మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు మరింతగా ముందుకు రావాలని సూచించారు యువ క్రీడాకారిణులకు మెరుగైన వనరులు శిక్షణ అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**టి మీడియా, ఫిబ్రవరి 2, పినపాక ప్రతినిధి:**మణుగూరు మండల పరిధిలోని 100 పడకల ఆసుపత్రి వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కాళీమాత ఏరియా కు చెందిన రావులపల్లి ప్రదీప్(29) గుట్టమల్లారం నుంచి ఇంటికి వెళ్ళేక్రమంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్న ప్రదీప్ ను మణుగూరు నుంచి బొగ్గు లోడ్ తో కొత్తగూడెం వెళ్తున్న లారీ ఢీకొనడంతో తల నుజ్జు నుజ్జయి ప్రదీప్ సంఘటనా స్థలంలో నే విగత జీవుడయ్యాడు. ప్రదీప్ తండ్రి వెంకటేశ్వర్లు స్థానిక మున్సిపాలిటీ లో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నారు.మృతుడు ప్రదీప్ మణుగూరు టాటా నెక్సా షో రూమ్ లో టీం లీడర్గా పని చేస్తున్నాడు. ఈ ప్రమాదం పై మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు పోలీసులు తెలిపారు.





## త్రిష ప్రతిభకు భద్రాద్రి జేజేలు.

**టి మీడియా, ఫిబ్రవరి 2,భద్రాచలం:**అండర్ -19 ఐసీసీ వరల్డ్ కప్ మహిళా క్రికెట్ టోర్నమెంట్ భారత జట్టు కైవసం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిషను నెహ్రూ కప్ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం భద్రాచలం పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదాన సమీప ప్రాంగణంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి త్రిషకు శుభాకాంక్షలు తెలిపారు. నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి అధ్యక్షతన జరిగిన ఈ అభినందన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ త్రిష చూపిన ప్రతిభను ఎంతగానో కొనియాడారు. త్రిషను తీర్చిదిద్దిన తండ్రి జిమ్ రామ్ రెడ్డిని, ఆయన సతీమణిని, కుటుంబ సభ్యులను కోచ్ లను అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా త్రిషను ప్రోత్సహిస్తామని...ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి గారితో మాట్లడతానని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, పట్టణ ప్రముఖులు కంభంపాటి సురేష్ కుమార్,సాని కొమ్ము శంకర్ రెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, మహిళా నాయకురాలు సరిత, పద్మప్రియ, నెహ్రూ కప్ కమిటీ సభ్యులు , క్రికెట్ కోచ్ సుబ్రహ్మణ్యం, అశోక్, గుంటూ రాజేష్, సొంది రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరి బా హాస్టల్ లో విద్యార్థిని అదృశ్యం

**టీ మీడియా, ఫిబ్రవరి 2, పినపాక ప్రతినిధి:**బూర్గంపాడు కస్తూరి బా విద్యాలయంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న 17 సంవత్సరాల విద్యార్థిని అదృశ్యమైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం, అదృశ్యమైన బాలిక వదిన సుమలత బాలికకు కావలసిన వస్తువులు కొనిచ్చేందుకు, బయటకు వెళ్లడానికి రెండు గంటలు అనుమతి కావాలని కస్తూరి బా విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ మాలో సుమలత దగ్గర లెటర్ రాసి ఇచ్చినట్లు, సాయంత్రం వరకు బాలిక తిరిగి రాకపోవడంతో, ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ రావడంతో, ఆమె పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. పోలీసుల విచారణలో బాలిక వదిన సుమలత సిసింద్రీ అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై వెళ్ళినట్లు గుర్తించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## విధుల్లో హెడ్ కానిస్టేబుల్?కు హార్ట్ ఎటాక్

**- ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి**

**టి మీడియా, ఫిబ్రవరి 2,డోర్నకల్ :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్?లో విషాదం అలుముకుంది. హెడ్ కానిస్టేబుల్ పోలోజు సోమేశ్వర్ (51) గుండెపోటుతో మృతి చెందారు. పూర్తి వివరాల్లోకి వెళితే, శనివారం రాత్రి ఆయన ఠాణాలో విధుల్లో ఉన్న క్రమంలో ఛాతిలో నొప్పి రావడంతో ఒక్కసారిగా కుప్పకూలారు. పోలీస్ సిబ్బంది హుటాహుటిన ఆయనను ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ పోలోజు సోమేశ్వర్ స్వస్థలం దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామం. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సోమేశ్వర్ మృతదేహాన్ని స్వగ్రామమైన పెద్దముప్పారం తీసుకొచ్చారు. సోమేశ్వర్ పార్థివదేహానికి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. ఆయన స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు.



## నిందితులను పట్టించిన వాట్సప్ స్టేటస్

**-తిట్టాడని అంతమొందించిన స్నేహితులు**

**టి మీడియా, ఫిబ్రవరి 2, మేడ్చల్ :** ఆటో మరమ్మతులు చేసే విషయంలో స్నేహితుల మధ్య జరిగిన వివాదంలో ఒకరిని మరో నలుగురు మిత్రులు పథకం ప్రకారం హత్య చేశారు. మృతదేహాన్ని ఓ ఫ్యాక్టరీ పక్కన రహదారి వద్ద పడేశారు. ఈ కేసులో పోలీసులు మృతుడి వాట్సాప్ స్టేటస్ ఆధారంగా నిందితులను గుర్తించారు. అనంతరం నిందితులను కటకటాల్లోకి పంపించారు.కేసు వివరాలు ఇలా ఉన్నాయి .



జిల్లా షాపూర్‌నగర్‌లోని బాలానగర్ డీసీపీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అదనపు డీసీపీ ఎస్‌వోటీ విశ్వ ప్రసాద్, బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నర్సింహరాజుతో కలిసి డీసీపీ కె.సురేశ్ కుమార్ వివరాలు వెల్లడించారు. జగద్గిరిగుట్ట అంబేద్కర్ నగర్‌కు చెందిన కృష్ణగౌడ్ అలియాస్ కిట్టు (39) ఆటో నడుపుతూ కుటుంబంతో జీవనం సాగించేవాడు. అతడికి గాజులరామారానికి చెందిన ఆకుల కృష్ణ ముదిరాజ్, సనత్‌నగర్‌కు చెందిన గుర్రం నరేశ్, మాదరబోయిన రవి, గంబు శంకర్‌గౌడ్‌లు మిత్రులు.ఇటీవల ఆటో మరమ్మతుల విషయంలో కృష్ణ ముదిరాజ్‌తో కృష్ణగౌడ్‌కు రూ.500 విషయంలో వివాదం చోటు చేసుకుంది. ఆ టైంలో కృష్ణగౌడ్ అసభ్య పదజాలంతో తిట్టాడు. అంతకుముందు కూడా మద్యం మత్తులో ఉన్న టైంలో స్నేహితులను దూషించాడు. అందరూ ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్నారు. హత్య చేయాలని పథకం వేశారు. జనవరి 29న దావత్ ఇస్తామని ఆటోలో మెదక్ జిల్లాలోని ఏడుపాయల ఆలయానికి తీసుకెళ్లారు. అక్కడ మద్యం తాగారు. అదే రోజు రాత్రి 10.30కు తిరిగి హైదరాబాద్? నగరానికి బయల్దేరారు. దారి మధ్యలో ఆటోలోనే అందరూ కలిసి విచక్షణా రహితంగా కృష్ణగౌడ్‌ను కొట్టారు. దీంతో కృష్ణగౌడ్ అక్కడే మృతి చెందాడు.అర్ధరాత్రి బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖైతాన్ ఫ్యాక్టరీ పక్కన రహదారి వద్ద కృష్ణగౌడ్ మృతదేహాన్ని పడేసి వెళ్లిపోయారు. జనవరి 30న మృతదేహాన్ని గమనించిన ఒకరు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టారు. మిత్రులతో కలిసి తన భర్త ఏడుపాయల ఆలయానికి వెళ్లినట్లు వాట్సాప్ స్టేటస్ ఉందని మృతుడి భార్య పోలీసులకు వివరించింది. అలాగే ఆ ఫొటోను వారికి చూపించింది. దీంతో పోలీసులు విచారణ జరిపి, నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## అవార్డులను తండ్రికి అంకితమిచ్చిన త్రిష..

**-కూతురు కల సాకారం చేసేందుకు కష్టపడ్డారు**

**టి మీడియా, ఫిబ్రవరి 2,భద్రాచలం:**భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. అండర్-19 మహిళల క్రికెట్ జట్టు ఫైనల్లో దక్షిణాఫ్రికాను 9 వికెట్ల తేడాతో ఓడించి టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను వరుసగా రెండోసారి గెలుచుకుంది. ఇంతకుముందు, ఈ టోర్నమెంట్ మొదటి ఎడిషన్ 2023 లో జరిగింది. షెఫాలీ వర్మ కెప్టెన్సీలో భారత జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు వరుసగా రెండోసారి భారత్ ఈ ట్రోఫీని కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. భారత జట్టు సాధించిన ఈ రెండు అద్భుత విజయాల్లోనూ తెలంగాణలోని భద్రాచలం కు చెందిన గొంగడి త్రిష కీలక పాత్ర పోషించింది. 2023 ప్రపంచకప్ టోర్నీలో ఏడు మ్యాచ్‌లు ఆడిన త్రిష 23.20 సగటుతో 116 పరుగులు సాధించింది. ఫైనల్లోనూ 24 పరుగులు చేసి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. ఇక ఈ టోర్నీలోనూ ఆమె టాప్ స్కోరర్ గా నిలిచింది. ఏడు మ్యాచుల్లో 77 సగటుతో మొత్తం 309 పరుగులు సాధించింది. అంతేకాదు తన స్పిన్ బౌలింగ్ తో ఏడు వికెట్లు పడగొట్టింది. ఇక ఫైనల్ మ్యాచ్ లోనూ మూడు వికెట్ల పడగొట్టింది. బ్యాటింగ్ లోనూ రాణించి 44 పరుగులతో నాటౌట్ గా నిలిచింది. దీంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు ఈ తెలంగాణ అమ్మాయికే వచ్చాయి. కాగా మ్యాచ్ తర్వాత త్రిష మాట్లాడుతూ.. మిథాలి రాజ్ తనకు రోల్ మోడల్ అని పేర్కొన్నారు. తనకు సహకరించిన టీమ్ సభ్యులందరికీ ధన్యవాదాలని త్రిష పేర్కొంది. తన తండ్రికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ టోర్నమెంట్ అవార్డును అంకితం చేస్తున్నానంది త్రిష.



ఉద్యోగం, సొంతూరును వదిలి..

కాగా భారత జట్టు విజయంతో త్రిష ఫ్యామిలీ సంబరాలు చేసుకుంటోంది. తమ బిడ్డ రాణించడమే కాకుండా భారత జట్టుకు విజయాన్ని అందించిందని ఆనందం వ్యకం చేస్తోంది. కాగా తన కుమార్తెను ఏదో ఒక స్పోర్ట్‌లో రాణించేలా ప్రోత్సహించాలని భావించిన రామిరెడ్డి తొలుత టెన్నిస్, బ్యాడ్మింటన్ లాంటి ఆటలు ఆడేలా త్రిషను ప్రోత్సాహించారు. కానీ, కూతురు సత్తా, ఉత్సాహం చూసి.. తను క్రికెట్‌కు బాగా సరిపోతుందని గుర్తించారు. త్రిషకు రెండున్నరేళ్ల వయసులో ప్లాస్టిక్ బాల్, బ్యాట్‌తో ఆయనే శిక్షణ ఇవ్వడం మొదలుపెట్టారు. ఐదేళ్ల వయసొచ్చాక తనతోపాటు గ్రౌండ్‌కు తీసుకెళ్లి.. రోజుకు మూడొందల బంతులను త్రిషకు వేసేవారు. ఆ తర్వాత సిమెంట్ పిచ్‌ను ఏర్పాటు చేసి త్రిషతో ప్రాక్టీస్ చేయించేవారు. భద్రాచలం నుంచి హైదరాబాద్‌కి షిఫ్ట్ అయిన రెండేళ్ల లోపే త్రిష హైదరాబాద్ అండర్-16 జట్టుకు ఆడింది. ఆ తర్వాతి ఏడాదే అండర్-19, అండర్-23లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అటుపై అండర్-19 ఛాలెంజర్ ట్రోఫీలో ఆడే అవకాశం త్రిషకు లభించింది.

## ఫ్రెండ్లీ క్రికెట్ కప్ విజేత పోలీస్ జట్టు

**టి మీడియా, ఫిబ్రవరి 2, పినపాక ప్రతినిధి:**మణుగూరు సింగరేణి సంస్థ, ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక భద్రాద్రి స్టేడియంలో నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో పోలీస్ జట్టు విజేతగా నిలిచింది. ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో సింగరేణి, ప్రెస్ క్లబ్, పోలీస్, రెవెన్యూ జట్లు పాల్గొన్నాయి. లీగ్ దశలో ప్రెస్ క్లబ్ జట్టుపై సింగరేణి ఆఫీసర్స్ జట్టు, రెవెన్యూ జట్టుపై పోలీస్ జట్టు విజయం సాధించాయి. ఫైనల్ మ్యాచ్ లో రెవెన్యూ జట్టుపై పోలీస్ జట్టు విజయం సాధించి షీల్డ్ సొంతం చేసుకుంది. టోర్నమెంట్ లో మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వి రవీందర్ రెడ్డి, సింగరేణి ఇంచార్జ్ జనరల్ మేనేజర్ లక్ష్మీపతి గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పిండిగ వెంకట్, సాబీర్, సింగరేణి పోలీస్ అధికారులు సిబ్బంది ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




## బడ్జెట్ లో తెలంగాణ కి -అన్యాయానిపై నిరసన

**టీ మీడియా, ఫిబ్రవరి 2, మేడ్చల్:**టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారుకేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రనికి నిధుల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగింది. రాష్ట్రం నుండి 8 మంది బిజెపి ఎంపీలు ఉన్న సాధించింది మాత్రం "0"సమానత్వం, సమలీకృత నియమ, నిబంధాలను కేంద్ర ప్రభుత్వం మర్చిపోయింది.ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు బడ్జెట్ లో ఎక్కువ పైసల్ ఇచ్చారు. మన రాష్ట్రానికి ఏక్ ఆనా పైసా లేదు.కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన వివక్ష పై ఢిల్లీ లో ధర్నా చేయడానికి సిద్ధమౌతాం.ఈ ధర్నా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు, రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు, ఏఐసీసీ సభ్యులు, రాజ్యసభ సభ్యుడు,శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, చైర్మన్లు, డీసీసీ నాయకులు ,మహిళ నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎం ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యాదవ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

**టీ మీడియా,ఫిబ్రవరి 2,కామేపల్లి :** అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 6న వ పాలేరు నియోజకవర్గ యాదవుల విస్తృత స్థాయి సమావేశంను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ జిల్లా నేతలు తెలిపారు.ఆదివారం పండితాపురంలో సమావేశం కరపత్రం ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ ఎస్ ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్,జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య,జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ఏ పార్టీ అయినా అధికారంలోకి రాకముందు యాదవులకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుంటున్నారే తప్ప యాదవులకు ఎప్పుడు న్యాయం చేయలేదని అన్నారు. యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం ను అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి,చివరికి మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా,రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొరిమేకల నాగేశ్వరరావు, సోమనబోయిన లింగయ్య, మారుతీ ఎట్టయ్య, పొదిలా సతీష్,గోనె వెంకటనారాయణ,గజ్జి సూర్య నారాయణ,మెండెం వెంకటేశు, గొల్లన వీరభద్రం,నాగన బోయిన నాగరాజు,మాలెపు కృష్ణయ్య, బుర్ర రాధాకృష్ణ,కాశయ్య, బొల్లినేని నాగేశ్వరరావు,బట్టు మధు,మాగంటి చందర్ రావు, మాగంటి కేశవరావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## మోదీ చిత్రపటాలకు క్షిరాభిషేకం

**టీ మీడియా పిబ్రవరి 2,ఎండపల్లి :**మండలం రాజారాం పల్లి వివేకానంద కూడలి వద్ద తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ శాఖ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సీఎం నార చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాలకు క్షిరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రమేష్ గుప్తా మాట్లాడుతూ..ఎన్నికలకు ముందు కూటమి మేనిఫెస్టోలో పచ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండలో వున్నా, ఆర్యవైశ్యుల ఇల వేల్పు అయిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.హామీ ఇచ్చి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలయాన్ని అభివృద్ధి చేసి వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ రోజును జనవరి 31న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పండుగగా గుర్తించిన కూటమి ప్రభుత్వానికి తెలంగాణ ఆర్యవైశ్య సంఘం కృతజ్ఞతలు తెలుపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు రాయించు సదాశివ్,రేణిగుంట సతీష్,చెట్లఆంజనేయులు అక్కినపల్లి రవి కిరణ్, చెట్ల మునీందర్,పెద్ది ఉమాకర్,రాయించు రమేష్,ఇరుకుల్ల సంతోష్, ముత్యం శ్రీను, కాశం చంద్రశేఖర్,చౌడారపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం ఐక్య సంఘంనియేజకవర్గ సమావేశం

**టీ మీడియా, ఫిబ్రవరి 2,ముదిగొండ :** కమలాపురం గ్రామం మసీద్ లో ఆదివారం సమావేశం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముదిగొండ మండలంలోని ప్రతి గ్రామాల యొక్క సదర్ సాహెబ్ మరియు మజీద్ కమిటీ సభ్యులు గ్రామాల యొక్క ముస్లిం పెద్దలు హాజరు అయినారు. ఈ యొక్క సమావేశానికి మధిర ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు షేక్ మౌలానా ముజాహిద్‌లి గారు ముఖ్య అతిథిగా హాజరైనారు కమిటీ సభ్యులు అందరు ఏకగ్రీవంగా ముస్లిం సంక్షేమ సంఘం మదిర నియేజకవర్గ సెంట్రల్ కమిటీ అడ్వైజరీ ఆర్గనైజర్ గా మహ్మద్ అజ్గర్ గారిని ఎన్నుకున్నారు ఈ సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం మండల కమిటీ అధ్యక్షుడు షేక్ మహబూబ్ , కార్యదర్శి షేక్ అబ్దుల్ రెహమాన్ , కోశాధికారి తాజు, సభ్యులు జానిపాషా, సత్తార్ సాబ్, పెద్దలు మహబూబ్ అలీ, ఖాసీం , అబ్దుల్ నబీ తదితరులు పాల్గొన్నారు.







## రోడ్డు ప్రమాదంలో పారిశుద్ధ్య కార్మికుడు మృతి

**టి మీడియా, ఫిబ్రవరి 2, పినపాక ప్రతినిధి:** రోడ్డు ప్రమాదంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు మృతి చెందిన ఘటన ఆదివారం ఉదయం అశ్వాపురం మండలంలోని మొండికుంటలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు, మొండికుంట గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న చాతర్ల వెంకన్న (55) సైకిల్ పై రోడ్డు దాటే క్రమంలో, కొత్తగూడెం నుండి మణుగూరు వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని వెంటనే భద్రాచలం ప్రభుత్వ ఆసు పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మొండికుంట మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ లు మర్రి మల్లారెడ్డి, మేడవరపు సుధీర్, మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ మృత దేహాన్ని సందర్శించి, మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## కాలం చెల్లిన పాల ప్యాకెట్ల పంపిణీ

**- ఉపాధ్యాయురాలితోస్థానికుల గొడవ**


**టి మీడియా, ఫిబ్రవరి 2, దుమ్ముగూడెం :** కాలం చెల్లిన పాలు, మురిగిపోయి దుర్వాసన వస్తున్న గుడ్లు పంపిణీ చేస్తున్నారని అంగన్వాడి కేంద్రానికి గ్రామస్థులు తాళాలు వేశారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది. దుమ్ముగూడెం మండలం రామకృష్ణాపురం గ్రామంలో గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు కాలం చెల్లిపోయి రెండు నెలలు దాటిన పాలను పంపిణీ చేయడంతో గ్రామస్తులు అంగనవాడి ఉపాధ్యాయురాలితో వివాదానికి దిగారు. ఈ విషయంపై అడగటానికి వెళ్లిన గ్రామస్థులపై అంగన్వాడి ఉపాధ్యాయురాలు దొరుసుగా సమాధానం చెప్పడంతో అంగన్వాడి కేంద్రానికి గ్రామస్తులు తాళాలు వేశారు.అంగన్వాడి కేంద్రాలకు పాలు, గుడ్లను సరఫరా చేసే కాంట్రాక్టర్ నాణ్యతలేని పాలను సరఫరా చేస్తున్నారని 50 గ్రాముల కోడిగుడ్లను సరఫరా చేయాల్సి ఉండగా 25 గ్రాముల కంటే తక్కువ బరువు ఉన్న గుడ్లను సరఫరా చేస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడిగుడ్లు చాలా చిన్నదిగా ఉన్నాయని, కాంట్రాక్టర్ డబ్బులు మిగిల్చుకోవడానికి ఇలాంటి చిన్న గుడ్లను మండల వ్యాప్తంగా సరఫరా చేస్తున్నారని వారు ఆరోపించారు. పాడైన పాలను పంపిణీ చేయడంతో ప్యాకెట్ విప్పి చూడగా పాలు దుర్వాసన వస్తున్నాయని, డేట్ చూడగా ఎక్స్పైరీ దాటి రెండు నెలలు అయిందని గుర్తించి తాగకపోవడంతో పెద్ద ప్రమాదం నుంచి బయటపడినట్లు గ్రామస్థులు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎక్కువ శాతం ప్రజలు అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులే. వారికి కాలం చెల్లిన తేదీలు చూడడం రాకపోవడంతో కాలం చెల్లిన పాలనే తాగుతూ అనారోగ్యాల పాలవుతున్నారని అంటున్నారు. మరోవైపు గిరిజనులకు పౌష్టికాహారం అందకపోవడంతో అనారోగ్యంతో భాద పడతున్నారని, సంబంధిత ఉన్నతా




## క్రికెట్ ఫ్రెండ్లీ కప్ విజేత పోలీస్ జట్టు

**టి మీడియా, ఫిబ్రవరి 2, పినపాక ప్రతినిధి:**

మణుగూరు సింగరేణి సంస్థ, ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక భద్రాద్రి స్టేడియంలో నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో పోలీస్ జట్టు విజేతగా నిలిచింది. ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో సింగరేణి, ప్రెస్ క్లబ్, పోలీస్, రెవెన్యూ జట్లు పాల్గొన్నాయి. లీగ్ దశలో ప్రెస్ క్లబ్ జట్టుపై సింగరేణి ఆఫీసర్స్ జట్టు, రెవెన్యూ జట్టుపై పోలీస్ జట్టు విజయం సాధించాయి. ఫైనల్ మ్యాచ్ లో రెవెన్యూ జట్టుపై పోలీస్ జట్టు విజయం సాధించి షీల్డ్ సొంతం చేసుకుంది. టోర్నమెంట్ లో మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వి రవీందర్ రెడ్డి, సింగరేణి ఇంచార్జ్ జనరల్ మేనేజర్ లక్ష్మీపతి గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పిండిగ వెంకట్, సాబీర్, సింగరేణి పోలీస్ అధికారులు సిబ్బంది ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




# క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి

## ఎటియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్



**టీ మీడియా, ఫిబ్రవరి 2, వనపర్తి బ్యూరో :** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చుక్కాయిపల్లి గ్రౌండ్ లో శ్రీ గాయత్రి విద్యా సంస్థల అధినేత సురగాని శ్రీనివాస గౌడ్ జన్మదినం సందర్భంగా వీరేంద్ర సెహ్వాగ్ యూత్ , పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను అదివారం టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డితో కలిసి ఆయన క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో కలిసి బ్యాటింగ్ బౌలింగ్ చేసి అందరిని ఉత్సాహపరిచారు. ముందుగా టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ కొల్లాపూర్ మీడియా టీమ్ తో, గాయత్రి కాలేజ్ పూర్వ విద్యార్థుల జట్టు తలపడింది. గాయత్రి సంస్థల అధినేత సురగౌని.శ్రీనివాస్ గౌడ్ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన టియుడబ్ల్యూ ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ కు జర్నలిస్టు సంఘం నాయకులు , నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వాహకులు గాయత్రి కళాశాల పూర్వ విద్యార్థులు,టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు సంఘం నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ సురగౌని. శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంతోమంది క్రికెట్ క్రీడాకారులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రతి ఆటలో గెలుపు ఓటములు సహజమని ఆయన అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. మన కొల్లాపూర్ ప్రాంతం నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఎందరో ఉన్నారని అలాంటి వారికి అవకాశాలు రాక వెనకబాటుకు గురవుతున్నారని అన్నారు. మట్టిలో మాణిక్యాలు ఎక్కడి నుంచో రారని మననుండే వస్తారని అలాంటి వారికి చేయూతనిచ్చి ప్రోత్సహించాలని అన్నారు. గాయత్రి సంస్థల అధినేత సురగౌని శ్రీనివాస్ గౌడ్ జన్మదిన సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం మన్నారు ఈ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నీ నిర్వహించడం క్రీడాకారులకు ఎంతో ఉపయోగమని అన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్యామ్ , మాలే రాజేందర్ గౌడ్ , సురేష్ ,అచ్చంపేట రిసోజు సాయిబాబా, పట్టాభి ఉపాధ్యాయులు శ్రీకాంత్, బృంగి.కృష్ణా ప్రసాద్ , జర్నలిస్టులు ప్రశాంత్ , తిరుపతయ్య రవి ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి



**టీ మీడియా, ఫిబ్రవరి 2,వనపర్తి బ్యూరో :** హైదరాబాద్ న్యూ మే ఫెయిర్ కన్వెన్షన్ శంషాబాద్ లో జరిగిన అల్వాల కుప్పి రెడ్డి వెంకట సుబ్బా రెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ బీఎంఆర్ సార్థ కన్వెన్షన్ మన్నేగుడ సాగర్ రోడ్ లో జరిగిన జెనరల్ సెక్రటరీ మజ్దూర్ యూనియన్ టీయస్ ఆర్టిసి అశ్వద్ధామ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , జిల్లా బారస అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కారేపల్లి లో బడ్జెట్ పత్రాల దగ్ధం

## వివక్ష పూరిత బడ్జెట్ -సీపీఐ(ఎం)




**టీ మీడియా,ఫిబ్రవరి02,సింగరేణి(కారేపల్లి) :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వివక్ష పూరితంగా కార్పొరేట్ పెట్టుబడిదారి వర్గాలకు అనుకూలంగా పేదలకు వ్యతిరేకంగా ఉందని నిరసిస్తూ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. సీపీఐ(ఎం) కార్యాలయం నుండి ప్రదర్శనగా కారేపల్లి బస్టాండ్ చేరుకొని బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు మాట్లాడుతూ పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో భీమా రంగంలో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ, కనీసం మద్దతు ధరకు నిధులు లేకపోవడం, కార్పొరేట్ అధిపతులు బ్యాంకుల దగ్గర తీసుకున్న మొండిబకాయలను రద్దుచేసి రైతుకు రుణమాఫీ ఇవ్వకపోవడం చూస్తే పేద, మధ్యతరగతి కి ఊరట లేకుండా చేసిందన్నారు. వ్యవసాయం, ఉపాధి హామీ, విద్యా వైద్య రంగాలకు నిధులు పెంచకపోవడం తో పాటు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల పట్ల వివక్షత చూపి రాజ్యాంగ స్ఫూర్తి, ఫెడరల్ వ్యవస్థ కు తూట్లు పొడిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్షాలను కూడగట్టి పోరాడాలని హితవు పలికారు. సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పై గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు ముండ్ల ఏకాంబరం, గుర్రం వెంకటేశ్వర్లు, యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, కేసగాని ఉపేందర్, వల్లబోయిన కొండలరావు, పండగ కొండయ్య, సురభాక ధనమ్మ, భూక్య లక్ష్మణ్, బానోత్ బన్సీలాల్, దాసరి సైదులు, బానోతు కిషన్, అన్నారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న జిల్లెల



**టీ మీడియా, ఫిబ్రవరి 2, వనపర్తి బ్యూరో :** శ్రీరంగాపురం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ వివాహం శ్రీరంగనాథుని ఆలయంలో అంగరంగ వైభవంగా జరిగింది.ఆ వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొనడం జరిగింది. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా ఉండాలని దీవించడం జరిగింది. వేడుకల్లో పాల్గొన్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-దయానంద్ ముదిరాజ్**



**టీ మీడియా, ఫిబ్రవరి 2, వనపర్తి బ్యూరో :** కాంగ్రెస్ పార్టీ అంటే పేద ప్రజల పార్టీ , క్రమ శిక్షణ గల పార్టీ అనుకున్న మాపై దాడికి పాల్పడిన నాయకులను పార్టీ క్రమ శిక్షణ ఉల్లంఘన క్రింద పార్టీ సభ్యత్వం రద్దు చేయాలని వనపర్తి సామాజిక నాయకులు దయానంద్ ముదిరాజ్ కోరారు. పార్టీ సమావేశాలలో పాల్గొన కుండా చర్యలు చేపట్టాలి.దాడికి పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పార్టీ అధినాయకులను, పోలీస్ అధికారులను కోరారు. రాజకీయాలలో దాడుల విష సంస్కృతి పోవాలని,పాలకులు అంటే ప్రజలు ప్రేమతో దగ్గరికి వచ్చేలా ఉండాలి. ప్రజలు భయపడేలా చేస్తుంది ఎవరూ ? నాయకుల?చుట్టూ ఉన్నవారా?ఎన్నికల తర్వాత ప్రాంత అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని పాలన సాగించాలి. ప్రజలు మీకు మంచి పుస్తకం మీ చేతికి ఇచ్చారు. చేతనైతే ఆ పుస్తకంలో మంచి పేజీలతో చరిత్రను లిఖించండి.ప్రాంత ప్రజల అభివృద్ధికి సహకరిస్తాం ప్రజా సమస్యలపై కలసి పోరాటం చేద్దాం. నియోజకవర్గ వ్యవస్థ మీద మానిటరింగ్ అవసరం. మీ విజయం ముందు వరకు పార్టీని మిమ్మల్ని విమర్శించిన వారే మీకు కనబడుతున్నారా? పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్త కష్టం గుర్తు రావట్లేదా? పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడి దాడులకు పాల్పడి ప్రోత్సహించే వ్యక్తులకు కాదు. ప్రజా సమస్యల పై నిలబడతాం. మాపై దాడిని ఖండించిన రాష్ట్ర ప్రజలకు ముదిరాజ్ రాష్ట్ర, గ్రామీణ కుల సంఘ పెద్దలకు , ఎమ్మెల్యే అభ్యర్థులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గచ్చిబౌలి కాల్పుల ఘటన కేసు

## -ప్రభాకర్‌ను విచారిస్తున్న బృందాలు

## -తెలుగు రాష్ట్రాల్లో 80 కేసులు



**టీ మీడియా,ఫిబ్రవరి 2, హైదరాబాద్ :**?లోని గచ్చిబౌలిలో కలకలం సృష్టించిన కాల్పుల ఘటన కేసులో విచారణ కొనసాగుతోంది. మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ అలియాస్ రాహుల్‌రెడ్డిని శనివారమే అరెస్టు చేసిన పోలీసులు విచారిస్తున్నారు. సీసీఎస్, ఎస్‌వోటీ క్రైమ్ బృందాలు నిందితుడి నుంచి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే నిందితుడి నుంచి 2 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని బిహార్ నుంచి కొనుగోలు చేసినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడు ప్రభాకర్‌పై తెలుగు రాష్ట్రాల్లో 80 వరకూ చోరీ కేసులు ఉన్నాయి.ఇంతకీ ఏం జరిగిందంటే : ఆంధ్రప్రదేశ్?లోని చిత్తూరు జిల్లాకు చెందిన బత్తుల ప్రభాకర్ పాత నేరస్థుడు. 2022 మార్చి నెలలో విచారణ నిమిత్తం అనకాపల్లి కోర్టుకు తీసుకెళ్లిన సమయంలో తప్పించుకుపోయాడు. అప్పటినుంచి నిందితుడు పరారీలో ఉన్నాడు. ఇటీవల సైబరాబాద్ పరిధిలోని మొయినాబాద్, నార్సింగి పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చోరీలు చేశాడు.కాగా నిందితుడు ఎక్కువగా ఇంజినీరింగ్ కాలేజీల్లో చోరీ చేస్తుంటాడు. ప్రవేశాలు, పరీక్షలు, హాస్టల్ ఫీజు డబ్బులు కళాశాలల్లో ఉంటాయని పక్కా పథకంతో చోరీలు చేస్తాడు. ఇటీవల నార్సింగి, మొయినాబాద్‌లో జరిగినటువంటి చోరీల్లో వేలిముద్రల్ని విశ్లేషించగా ప్రభాకర్ వేలిముద్రలతో సరిపోలాయి. నిందితుడి కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు దోపిడీ చేసిన డబ్బుతో వీకెండ్స్?లో పబ్‌కు వెళ్తున్నట్లుగా సీసీ ఫుటేజీల్లో గుర్తించారు. ఐటీ కారిడార్‌లోని పబ్‌ల సిబ్బంది, బౌన్సర్లకు నిందితుడికి సంబంధించిన ఫొటోలిచ్చి ఆచూకీ తెలిస్తే సమాచారమివ్వాలని సూచించారు.ప్రభాకర్ శనివారం సాయంత్రం 7.10 గంటల సమయంలో గచ్చిబౌలిలో ఉన్నటువంటి ప్రిజం పబ్ దగ్గర ప్రత్యక్షమయ్యాడు. గుర్తించిన బౌన్సర్లు పబ్?ను 7.30 గంటలకు తెరుస్తారని అప్పటివరకూ ఎదురుచూడాలని అతడికి చెప్పారు. మద్యం సేవించి ఉన్న నిందితుడు ఫోన్ ఛార్జర్ అడగ్గా ఇచ్చారు. పక్కకు వెళ్లి ఛార్జింగ్ పెట్టుకునే సమయంలో పోలీసులకు నిందితుడి గురించి సమాచారమిచ్చారు.7.30 గంటల సమయంలో సైబరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సీసీఎస్) హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామిరెడ్డితో పాటు కానిస్టేబుళ్లు ప్రదీప్‌రెడ్డి, వీరస్వామి మఫ్టీలో వచ్చారు. నిందితుడిని పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నించేలోపు అతడు తుపాకీతో రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. హెడ్? కానిస్టేబుల్ వెంకట్రామిరెడ్డి పాదం నుంచి ఒక తూటా దూసుకెళ్లడంతో గాయపడ్డాడు. ఉలిక్కిపడ్డ సహచర కానిస్టేబుళ్లు బౌన్సర్ల సాయంతో నిందితుడిని అడ్డుకుని అదుపులోకి తీసుకుని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్?కు తరలించారు.

# లేబర్ కోడ్ వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళన

## -ఆర్టీసి కార్మికులు పాల్గొనండి

## -ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు



**టి మీడియా, ఫిబ్రవరి 2, ఖమ్మం:** కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్పు చేస్తూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లుగా ప్రవేశ పెట్టడానికి నిరసనగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 5వ తేదీన జరగనున్న దేశ వ్యాప్త ఆందోళనలో ఆర్టీసీ కార్మికులూ భాగస్వాములు కావాలని,ఆరోజు ఆర్టీసీ కార్మికులందరూ నిరసన బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం ఖమ్మం లోని మంచికంటి సమావేశ మందిరంలో పగిళ్లపల్లి నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటైన ఖమ్మం డిపో జనరల్ బాడీ సమావేశంలో వజ్రాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.తెలంగాణ ఆర్టీసీలో నెలకొన్న పరిస్థితులు,కార్మిక సమస్యలు,కార్మిక సంఘాల వైఖరులు వివరించారు.ఆర్టీసీ కార్మికుల ఆలోచనలను సభ్యుల నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ 55 రోజుల ఆర్టీసీ సమ్మె ముగిసిన అనంతరం డిసెంబర్ 1 2019 న ఆనాటి ముఖ్యమంత్రి కార్మిక సంఘాలను అనుమతించమని ప్రకటించిన తర్వాత కూడా,కార్మికుల్ని కార్మిక సంఘాలను ఐక్యంగా నిలపడం కోసం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ స్వతంత్రంగా అనేక కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. సమస్యల ప్రాతిపదికన కలిసొచ్చే సంఘాలతో కలిసి పని చేయడమే ఎస్ డబ్ల్యూ ఎఫ్ యొక్క ఐక్యతా విధానం అన్నారు.మహాలక్ష్మి పథకం అమలు తర్వాత వచ్చిన కార్మిక సమస్యలు,హయ్యర్ పెన్షన్ విషయంలో కార్మికులకు వచ్చిన సమస్యలు,అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ బస్సులో పథకంలో మార్పులు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు స్వతంత్రంగాను,కలిసి వచ్చే సంఘాలతో కలిసి పనిచేస్తున్నామన్నారు. నిరంతరం సమస్యల ప్రాతిపదికన ఆర్టీసీ కార్మికుల్ని చైతన్య పరుస్తున్నామని తెలిపారు.పోరాడే కార్మికులకు నష్టం కలిగించే పని ఎట్టి పరిస్థితుల్లోనూ చేయమని విఎస్ రావు పేర్కొన్నారు.

రీజనల్ కార్యదర్శి పిట్టల సుధాకర్ ప్రసంగిస్తూ,రీజియన్ వ్యాప్త కార్మిక సమస్యల మీద రీజనల్ మేనేజర్ కు మెమొరాడం ఇవ్వడం జరిగిందని, సమస్యల పరిష్కారం పట్ల రీజనల్ మేజర్ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.ఫిబ్రవరి 7వ తేదీన కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్సుల పథకంలో మార్పులు చేయాలని కోరుతూ ఖమ్మంలో జరిగే బహిరంగ సదస్సులో అన్ని యూనియన్ల నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయాలని ఆర్టీసీ కార్మికులందరూ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండు మాధవరావు,రీజనల్ ప్రచార కార్యదర్శి తోకల బాబు,ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య,కోశాధికారి డి.సరిత డిపో కమిటీ నాయకులు జి. వెంకటయ్య,మీసాల రవి,బుడిగెం శ్రీను,గౌస్ పాషా,వై.శ్రీను,వి.సురేష్, ఎండి.ఖమ్రుద్దీన్,బందెల వీరభద్రం సీనియర్ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి,ఆకుతోట శ్రీనివాసరావు మందడపు కృష్ణ,ఆర్ఇవి కుమార్,సిహెచ్.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ది ప్రభుత్వ హత్య

## -మాజీమంత్రి హరీష్ రావు



**టీ మీడియా, ఫిబ్రవరి 2, మేడ్చల్:** హైడ్రా ఏర్పాటు ,రియల్ ఎస్టేట్ రంగం కుదేలుతో అప్పుల పాలైన కొంపల్లికి చెందిన బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్యకు పాల్పడగా, ఈరోజు మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు కొంపల్లిలోని వేణుగోపాల్ రెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు , ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనని, ప్రభుత్వ అసమర్థ పాలన - అనాలోచిత నిర్ణయాలతోనే రాష్ట్రంలో రియల్టర్ల, బిల్డర్ల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. పిల్లల పెళ్లిళ్ల కోసం, చదువుల కోసం,ఆపదలో ఉన్న వారు అమ్ముకుందామంటే ప్లాట్లు అమ్ముడుపోని దుస్థితి నెలకొంది.గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రియల్ ఎస్టేట్ రంగంలో దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా, విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టేలా హైదరాబాద్ ను పెట్టుబడులకు స్వర్గధామంగా మారిస్తే, నేడు కాంగ్రెస్ పాలకులు మాత్రం వారి అనాలోచిత నిర్ణయాలతో ప్రజలను భయపెట్టే విధంగా హైడ్రాను ఏర్పాటుచేసి పెట్టుబడులు ముంబై, నోయిడా, బెంగుళూరు వంటి ప్రాంతాలకు తరలిపోయే విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారు. బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్యతో వారి కుటుంబ సభ్యులు దిక్కుతోచని పరిస్థితిలో ఉంటే ప్రభుత్వం కానీ, బిల్డర్ అసోసియేషన్ సభ్యులు ఎవరు వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని జీవితాంతంపరామర్శించకపోవడం బాధాకరం. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ అంటే నాకు బాగా తెలుసు అని మాటల్లో చెప్పడం కాదు, మీరు వచ్చి వేణుగోపాల్ రెడ్డి కుటుంబంతో మాట్లాడండి, వారి కష్టాన్ని అర్థం చేసుకోండి, భవిష్యత్తులో మిగతా బిల్డర్లకు ఈ పరిస్థితి రాకుండా చర్యలు చేపట్టండి. బడబడ బిల్డర్ లతో సమావేశాలు నిర్వహించి రియల్ ఎస్టేట్ అంతా బాగానే ఉందని చెప్పడం కాదు, చిన్నచిన్న బిల్డర్ లతో మాట్లాడండి. రికార్డ్ తే గాని దొక్కాడని బిల్డర్లు ఎంతోమంది రాష్ట్రంలో ఉన్నారు. హెచ్ఎండిఏ, జీహెచ్ఎంసీ పరిధిలో ఆలస్యం ఎందుకు అవుతుంది.లంచాల పేరిట వేదింపులు ఎందుకు ఎక్కువవుతున్నాయి. ఎందుకు రాష్ట్రంలో ఈ పరిస్థితి నెలకొంది. మున్సిపల్ శాఖ మంత్రిగా మీరే ఉన్నారు. రియల్ ఎస్టేట్ రంగంపై సమీక్షా సమావేశం నిర్వహించండి.బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబానికి మా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది.

# గొంగిడి త్రిష ప్రతిభ తెలంగాణకు గర్వ కారణం

## -మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



**టి మీడియా, ఫిబ్రవరి 2, ఖమ్మం:** అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో టీమిండియా అద్భుతమైన విజయాన్ని సాధించడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. భారత్ యువ క్రికెటర్లు ప్రదర్శించిన అసాధారణ ప్రతిభ, క్రీడాస్ఫూర్తి దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలం వాసి గొంగిడి త్రిష అద్భుతంగా రాణించిందని, ఫైనల్ మ్యాచ్ లో 3 వికెట్స్ తీయడం తో పాటు 44 పరుగులు చేసిన ఆమె ప్రదర్శన మన తెలంగాణకు గర్వకారణమని నామ నాగేశ్వరరావు ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, అంతర్జాతీయ స్థాయిలో భారత మహిళా క్రికెట్‌ను మరింత ఎదిగించేందుకు త్రిష వంటి యువ క్రీడాకారిణులు ప్రేరణగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. భారత యువ మహిళా జట్టు వరుసగా రెండోసారి అండర్-19 వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకోవడం యువ క్రీడాకారిణుల అంకితభావం, కోచింగ్ స్టాఫ్ కృషి, బీసీసీఐ సహాయ సహకారాలు ప్రశంసనీయమని నామ పేర్కొన్నారు. ఈ ఘన విజయం భారత క్రికెట్ అభివృద్ధిలో మైలురాయిగా నిలిచిపోతుందని, మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు మరింతగా ముందుకు రావాలని సూచించారు. యువ క్రీడాకారిణులకు మెరుగైన వనరులు, శిక్షణ అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.

# నేను భేటీలో పాల్గొనలేదు

## -రేవంత్ రెడ్డికే లేఖ రాసిన సొంత పార్టీ ఎమ్మెల్యే




**టీ మీడియా,ఫిబ్రవరి 2,హైదరాబాద్ బ్యూరో:** అధికార పార్టీ ఎమ్మెల్యేల భేటీ కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపుతుంది. ఆ భేటీలో ఎవరెవరు పాల్గొన్నారు..? ఎందుకు బేటీ అయ్యారనే విషయాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటికే కూపీ లాగుతుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖాస్త్రం సంధించారు. తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తాను ఎలాంటి భేటీలో పాల్గొన లేదని ముఖ్యమంత్రికి లేఖ రాసిన నాయిని రాజేందర్ రెడ్డి వివరణ ఇచ్చుకున్నారు. ప్రభుత్వంపై బురదజల్లే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్య తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు. వారిపై పరువు నష్టం దావా వేస్తానని చట్టపరంగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయ్యారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నివాసంలో భేటీ అయి కేబినెట్‌లోని ఒక మంత్రి వ్యవహారశైలి పైన చర్చించినట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే ఆ మంత్రి పైన పలువురు ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లుగా ప్రచారం జరిగింది. అయితే ఆ ఎమ్మెల్యేల రహస్య భేటీ కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపింది.. రకరకాల ప్రచారం జరిగింది. అందులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే అధిష్టానం దూతలు ఆయనతో ఫోన్‌లో సంప్రదించినట్లుగా సమాచారం.. తాను ఎక్కడికి వెళ్లలేదని, ఆ భేటీ గురించి తనకు తెలియదని స్పష్టం చేసిన నాయిని, ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేయడానికి సిద్ధమయ్యారు.తాను ఎవరితో భేటీలో పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన నాయిని రాజేందర్ రెడ్డి.. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. సీఎంను కలిసి పిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వ పై కుట్ర జరుగుతుందని ఆరోపించారు. తనపై తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తానని లేఖలో పేర్కొన్న నాయిని రాజేందర్ రెడ్డి ఈ కుట్రల వెనుక ఎవరు ఉన్నా వదిలే ప్రసక్తేలేదని హెచ్చరించారు. సోషల్ మీడియా కుట్రలు, యూట్యూబర్స్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోబోతున్నానని తెలిపారు. ఒకవేళ సొంత పార్టీ ఎమ్మెల్యేలు స్వంత పార్టీ ఎమ్మెల్యేలు నలుగురు కూర్చొని అభివృద్ధిపై చర్చిస్తే తప్పేముందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తో చర్చించిన అనంతరం తనపై తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటారని నాయిని రాజేందర్ రెడ్డి ప్రకటించారు.

# బహుమతి అందజేసిన బిజెపి నాయకులు



**టీ మీడియా, ఫిబ్రవరి 2 ,ఆత్మకూరు :** ఆత్మకూర్ వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో భాగంగా 1వ బహుమానం మూలమల్ల టీం సాధించగా 2వ బహుమానం ఆత్మకూరు మినీ స్టేడియం టీం గెలుపొందడం జరిగింది ఈ కార్యక్రమాన్ని విరాట్ 11 ఫ్రెండ్స్ నిర్వహించడం జరిగింది మొదటి బహుమానం 10,001బీజేపీ రాష్ట్ర కార్యవర్గాల సభ్యులు కాంత్ రెడ్డి ఇవ్వగా రెండో బహుమతి కె నరసింహ బిజెపి సీనియర్ నాయకులు 5001 అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి అధ్యక్షులు అశోక్ భూపాల్ రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మనోజ్ గౌడ్ జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు బోరెల్లి రాము మండ్ల సురేష్ సద్దల వెంకటరాములు పోలేన రాజు, కాంగ్రెస్ నాయకులు అఫ్రాన్ క్రికెట్ మేనేజ్మెంట్ టీం కురుమూర్తి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వివేక నంద సేవా సమితి అధ్యక్షులు బాలు మాట్లాడుతూ యువకులు క్రీడాలో రాణించాలని ఇంకా క్రీడాలో ఉన్నత స్థాయికి చేరాలని సందేశం ఇవ్వడం జరిగింది.అశోక్ భూపాల్ మాట్లాడుతూ క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలియజేసి ప్రభుత్వ ఉద్యోగాల్లో 2% క్రీడా రంగానికి కేటాయిస్తారు మరియు క్రీడలు ఆడటం వల్ల మానసిక శారీరక ఆరోగ్యంగా ఉంటారు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన మరియు సహాయం చేసి ముందుండి నడిపించిన ప్రతి ఒక్కరికి వివేకానంద సేవ సమితి మరియు విరాట్ 11 ఫ్రెండ్స్ టీం ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# పలు వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



**టీ మీడియా, ఫిబ్రవరి 2, మేడ్చల్:** మేడ్చల్ నియోజకవర్గంలో పలు వివాహ శుభాకార్యలకు హాజరై నూతనవధువరులను ఆశీరధించి శు భాకాంక్షలు తెలియజేసిన చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఈ కార్యక్రమాలలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**-మల్లెపూల శ్రీకాంత్ యాదవ్**



**టీ మీడియా, ఫిబ్రవరి 2, కాప్రా :** లక్ష్య దప్పులు... వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని లక్షణంగావిజయవంతం చేద్దామని, ఎమ్మార్పీఎస్ చిరకాల పోరాటం ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్పార్టీ పూర్తి మద్దత్తునిస్తుందనికాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ బీజేఆర్ నగర్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల శ్రీను, వినయ్ ఆధ్వర్యంలో ఆదివారం మినీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిధిగా మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకైమంద కృష్ణమాదిగ పోరాటం చరిత్రలో నిలిపోతుందని, సబ్బండ వర్గాల కులాలుముక్తకంఠంతో సంఘీభావం తెలుపుదామని అన్నారు. కవులు, కళాకారులతోనగరంనడిబొడ్డుననిర్వహించేలక్ష్యడప్పులు... వెయ్యి గొంతులతో ఎలుగెత్తి చాటుదామనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వద్దేపల్లిశివకుమార్, కొయ్యడ వెంకటేష్, నాయకం భాస్కర్, రాజుయాదవ్, ప్రభాకర్,ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**టీ మీడియా,ఫిబ్రవరి02,సింగరేణి(కారేపల్లి) :** కారేపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ ఆదివారం పర్యటించారు. ఇటివల పేరుపల్లి మాజీ సర్పంచ్ అజ్మీరా నాగేశ్వరావు తండ్రి అజ్మీర లచ్చు మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ పరామర్శించారు. లచ్చు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కొత్తూరుతండాలో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన హతీరాం కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన జడ్పిటిసి వాంకుడోత్ జగన్ ను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు హనుమకొండ రమేష్, జడల వెంకటేశ్వర్లు, తాత వెంకటేశ్వర్లు, గుగులోతు సక్రు, గౌసుద్దీన్, కోటేశ్వరరావు, రాము,పెద్దబోయిన సురేష్, మూతి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# లక్ష డబ్బులు పోస్టర్ విడుదల



**టీ మీడియా, ఫిబ్రవరి 2 ,ఆత్మకూర్:** ఫిబ్రవరి 7న జరిగే ఏబిసిడిల వర్గీకరణ కార్యక్రమానికి మాదిగ సోదరులు ఉపకులాలు పెద్ద ఎత్తున హైదరాబాద్ కు తరలి రావాలని వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా దగ్గర ఆత్మకూరు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు దండు శ్రీను ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు,ఎం ఎస్ పి వనపర్తి జిల్లా అధ్యక్షుడు అజ్జపాగా లక్ష్మణ్, అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు బాలమన్యం, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మదనపురం ఇన్చార్జి అజ్జపాగ మాసన్న, గాలి పంపు శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ ఆత్మకూర్ మండల ఉపాధ్యక్షుడు రేవల్లి శ్రీను, కృష్ణ కుమార్, పట్నం కురుమూర్తి, వేణు, జానకి రాములు, యువజన సంఘం అధ్యక్షుడు ఎనుముల కిషోర్, భగవంతు, బాలకృష్ణ, వెంకటన్న, కొండన్న, మహేష్, పరమేష్, కురుమన్న, చెన్నయ్య, పెద్ద ఉషన్, బుచ్చన్న, శేఖర్, క్రాంతి, అశోక్, తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



## లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

**టీ మీడియా ,పిబ్రవరి 2,ఎండపల్లి:** రాజారాంపల్లి గ్రామంలోని స్వామి వివేకనంద కూడలి వద్ద ఎమ్మార్పిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్ ఉమ్మడి మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో లక్ష డప్పులు వేయి గొంతులు పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా చెన్న కుమార స్వామి మాట్లాడుతూ.పద్మశ్రీ మంధకృష్ణ మాదిగ పిలుపు మేరకుఈ నెల 7న చలో హైదరాబాద్ లక్ష గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని ఎల్ బి స్టేడియం నుండి అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగల మహా భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు మాదిగ సోదరులు డప్పు వేసుకుని హైదరాబాద్ నడి బోడ్డున జరిగే ర్యాలీ ని విజయవంతం చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్ మండల కార్యదర్శి బోయిని ప్రశాంత్, అంబరిపేట గ్రామ శాఖ అధ్యక్షులు అరెల్లి అనిల్, నవీన్, రాజేందర్, శ్రీనివాస్,సాయికార్తీక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## పీజీ వైద్య విద్యార్థిని ఆర్తీ సాహు ఆత్మహత్య

**-వేధింపులే కారణమని పిర్యాదు**

**టి మీడియా, ఫిబ్రవరి 2, కరీంనగర్:**కరీంనగర్ పట్టణంలోని ప్రతిమ మెడికల్ కళాశాలలో పీజీ వైద్య విద్యార్థిని ఆర్తీ సాహు ఆత్మహత్య కలకలం సృష్టిస్తుంది. మరో వైద్య విద్యార్థి వేదింపుల వల్లే తమ కూతురు ఆత్మహత్య చేసుకుందని ఆర్తీ సాహు పెరెంట్స్ పోలీసులకు పిర్యాదు చేశారు. హైదరాబాద్ నాంపల్లి అబిడ్స్ ప్రాంతానికి చెందిన రాజేంద్ర సాహు కూతురు ఆర్తీ సాహు ప్రతిమ మెడికల్ కళాశాలలో పిజీ సెకండియర్ పల్మనాలోజి చదువుతున్నారు. జనవరి 30న హాస్టల్ రూమ్ లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. తమ కూతురు ఆత్మహత్యకు తోటి వైద్య విద్యార్థి ఆశిష్ కారణమని ఆర్తీ సాహు తండ్రీ రాజేంద్ర సాహు పోలీసులకు పిర్యాదు చేశారు. రెండు మాసాల క్రితం చెంపమీద కొట్టాడని తమ కూతురు చెప్పిందని పిర్యాదు లో పేర్కొన్నారు. జనవరి 28న తోటి వైద్య విద్యార్థులు అశీష్ ఇంటికి వెళ్ళగా తన కూతురు వెళ్ళకపోవడంతో తమ ఇంటికి ఎందుకు రాలేదని ఆర్తీ సాహు ను ఆశిష్ కోప్పడడంతో 29న ఒంటరిగా ఆశిష్ ఇంటికి వెళ్ళి హాస్టల్ కు తిరిగొచ్చి మరుసటి రోజు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. డాక్టర్ ఆశిష్ పై అనుమానాలు ఉన్నాయని విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## వాలిబాల్ టోర్నమెంట్ కు టీ-షర్ట్స్ పంపిణీ



**టీ మీడియా,జనవరి 2,గోదావరిఖని** :అంతర్గాం మండలం, ఆకెనపల్లి గ్రామంలోఅడ్లూరి మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా ఆకెనపల్లి గ్రామ యువతకు 50 మందికి వాలిబాల్ టోర్నమెంట్ కోసం టీ-షర్ట్స్ పంపిణీ చేసిన గాదె [illegible] మాట్లాడుతూ...యువత ను ప్రోత్సహించడానికి , యువకులు చెడు మార్గంలో ప్రయాణించకుండా ఆటల వైపు యువకులు వెళ్లే విధంగా,ఆటల వలన యువకులకు వచ్చే గుర్తింపును వివరిస్తూ, ఆటల వలన యువత దృఢమైన నిర్ణయాలు తీసుకుంటారు అని యువత ఆరోగ్యంగా ఉండడానికి కూడా ఆటలు చాలా ఉపయోగకరమైనవి అంతే కాకుండా యువకులు మంచి ఆటలు ఆడటం వలన యువత దృఢంగా ఉంటారని తెలిపారు.ఈ సందర్భంగా ఆకెనపల్లి గ్రామ యువకులు,టీ షార్ట్స్ స్పాన్సర్ గాదె సుధాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అడ్లూరి బాణయ్య,మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీను,ఆర్గనైజర్ సామల కుమార్,ఆగ్గి భుమేష్,సామల హరీష్,అడ్లూరి కర్ణాకర్,మాజీ సర్పంచ్ ముక్కెర శ్రీను,మర్రి రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

## యుసిసిఆర్ఐ(ఎంఎల్)నేత

## కల్తి బిక్షం మృతి



**టీ మీడియా,ఫిబ్రవరి 2,కామేపల్లి :** భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం(మార్క్సిస్ట్-లేనినిస్ట్) పార్టీ సీనియర్ నేత,కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన కల్తి బిక్షం (73) ఆదివారం మృతి చెందారు.బిక్షం మరణ వార్త సమాచారం తెలుసుకొనిగ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ ఎర్రయ్య సందర్శించి బిక్షం పార్థివ దేహం పై పూలమాల ఉంచి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎర్రయ్య మాట్లాడుతూ యుసిసి ఆర్ఐ(ఎంఎల్) పార్టీని స్థాపించిన నాటి నుండి అనుబంధ గ్రామీణ పేదల సంఘంలో చేరి చివర వరకు కొనసాగారని అన్నారు.పార్టీ నిర్మాణం నుంచి పార్టీ కార్యకలాపాలకు సహకరిస్తూ,ఉద్యమాలలో పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి విశేష సేవలు అందించి ఆదర్శంగా నిలిచారని తెలిపారు.బిక్షం మృతిపార్టీకి తీరని లోటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా నాయకులు బజ్జూరి నర్సిరెడ్డి,పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు పోలెబోయిన ముత్తయ్య,వీరన్న తదితరులు పాల్గొని నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.బిక్షం కు భార్య,ఇద్దరు కుమారులు కలరు.

## గెజిటెడ్ ఆఫీసర్స్ డైరీ ఆవిష్కరించిన కూన శ్రీశైలం గౌడ్



**టీ మీడియా, ఫిబ్రవరి 2, మేడ్చల్:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వారిని కలిశారు అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ పలువురి ఆహ్వానాలను, వినతిపత్రలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు దాసరి రవీందర్, కార్యదర్శి కురుమూర్తి, నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..



## 7న లక్ష డప్పులు..వేల గొంతులు

**-ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు అంజయ్య**

**టీ మీడియా,ఫిబ్రవరి 2,కామేపల్లి :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు..వేల గొంతుల కార్యక్రమానికి వేలాదిగాతరలిరావాలని ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు ఊరు గంటి అంజయ్య కోరారు.ఆదివారం కొత్తలింగాల క్రాస్ రోడ్ లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఎస్సీ వర్గీకరణ సాధన కోసం భారీగా చేపట్టినలక్ష డప్పులు..వేల గొంతులుకార్యక్రమం ఎమ్మార్పీఎస్ పోరాట ఉద్యమంలో మరోసారి చరిత్రలోచిరస్థాయిగా నిలవబోతుందని చెప్పారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనిఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా నేత పగిడిపల్లి ప్రభాకర్,అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షుడుపగిడిపల్లి సతీష్,కామేపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్,మంద రాజు, నంద్రు వెంకన్న,కోట రాంబాబు, గోపి సత్యనారాయణ,వంగూరి రమేష్,సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం

**భూక్యా చందు నాయక్**



**టీ మీడియా,ఫిబ్రవరి02,సింగరేణి(కారేపల్లి):**కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు భూక్యా చందు నాయక్ అన్నారు. ఇది చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. కేంద్రబడ్జెట్ బీహార్ బడ్జెట్ గా మారిందని అభివర్ణించారు. బీజేపీ నుంచి 8 ఎంపీలు తెలంగాణలో ఉన్నా నిధులు సాధించింది సున్నా అని విమర్శించారు. రాష్ట్రానికి నిధుల కోసం కొట్లాడాల్సిన కాంగ్రెస్ నుంచి 8 ఎంపీలు ఉన్నా సాధించింది శూన్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి కేంద్రాన్ని కోరుతున్నా, నవోదయ, సైనిక్ స్కూళ్లు, ఐఐఎం, ట్రిపుల్ ఐటీ లాంటి విద్యాలయాల ప్రకటన గానీ, తెలంగాణకు ఉపయోగపడే మరే అంశం గానీ బడ్జెట్లో లేదన్నారు. ప్రాంతీయ పార్టీలకు ఎంపీలు ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు.

# లోయలో పడ్డ బస్సు

## - ఐదుగురు మృతి



**టి మీడియా, ఫిబ్రవరి 2, డాంగ్ :** గుజరాత్ ఈ తెల్లవారుజామున యాత్రికులతో వెళ్తున్న ప్రైవేట్ బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందగా, 35 మంది గాయపడ్డారు. ఈ ఘటన డాంగ్ జిల్లాలోని సపుతర హిల్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఆదివారం తెల్లవారుజామున 4:15 గంటల సమయంలో సపుతర హిల్ స్టేషన్ పరిధిలో బస్సు అదుపుతప్పి 35 అడుగుల లోయలో పడింది. బ్రేక్‌లు ఫెయిల్ కావడం వల్లనే బస్సు అదుపుతప్పి లోయలో పడిందని పోలీసులు తెలిపారు. 'ఈ ఘటనలో డ్రైవర్ సహా ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రుల్ని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. 17 మంది తీవ్రంగా గాయపడగా, మిగతావారు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 48 మంది ప్రయాణికులు ఉన్నారు' అని పోలీసులు తెలిపారు. మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ నుంచి గుజరాత్‌లోని ద్వారకకు వస్తుండంగా ఈ ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు.యాత్రికులంతా మధ్యప్రదేశ్‌లోని గుణ, శివపురి, అశోక్ నగర్ జిల్లాలకు చెందినవారు. వీరంతా 2025 డిసెంబర్ 23న మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు 4 వేర్వేరు బస్సుల్లో బయలుదేశారు. వీటిలోని ఒక బస్సు ఆదివారం అదుపుతప్పి లోయలో పడిపోయింది. బ్రేక్ ఫెయిల్యూర్ వల్ల డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయి ఉండవచ్చని ప్రాథమికంగా తెలుస్తోంది' అని డాంగ్ జిల్లా కలెక్టర్ మహేశ్ పటేల్ తెలిపారు.

## తెలంగాణలో 55.85 శాతంగా బీసీలు

**-కేబినెట్ సబ్‌కమిటీకి కులగణన నివేదిక..**




**టి మీడియా, ఫిబ్రవరి 2, హైదరాబాద్:**సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన సబ్ కమిటీ సమావేశం అయింది. కులగణన వివరాలు సబ్ కమిటీకి వివరించింది కమిషన్. బీసీ కోటాపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపనుంది. కులగణన సర్వేలో 55.85 శాతంగా బీసీలు ఉన్నాట్లు తేల్చారు. కొత్త లెక్కల ప్రకారం పథకాలు, రిజర్వేషన్ల అమలుకు సన్నాహాలు చేస్తున్నారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా.. రిజర్వేషన్ల అమలుకు కసరత్తు చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. బీసీలకు 40 శాతం కోటా పెంచుతామని ఎన్నికల టైమ్‌లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది.సర్వే వివరాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టిందని అన్నారు. మొత్తం 50 రోజుల పాటు కులగణన సర్వే నిర్వహించారు. సర్వేలో లక్షా 3,889 మంది అధికారులు పాల్గొన్నారు. 96.9శాతం కుటుంబాలను సర్వే చేశారు అధికారులు. సర్వేలో 3 కోట్ల 54 లక్షల మంది తమ వివారాలను వెల్లడించారు. 3.1శాతం సర్వేలో పాల్గొనలేదని కమిషన్ రిపోర్టులో పేర్కొంది. ఫిబ్రవరి 5న మధ్యాహ్నం తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం కానుంది. సభలో కులగణన నివేదిక ప్రవేశపెట్టనుంది ప్రభుత్వం. నివేదికపై చర్చ అనంతరం సభ ఆమోదం తెలపనుంది.సమాజంలో అన్ని వర్గాలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో కులగణన చేపట్టినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. రాహుల్‌గాంధీ గైడెన్స్ మేరకు ఇంత పెద్ద కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మంత్రులు, అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి ఉత్తమ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ రిపోర్టు ద్వారా అత్యంత వెనకబడ్డ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్





**టి మీడియా, ఫిబ్రవరి 2, వ మేడ్చల్:**మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ అదివారం ఉదయాన్నే మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించినారు, ముఖ్యంగా సిబ్బంది హాజరును బయోమెట్రిక్ ద్వారా తీసుకోవడం పరిశీలించినారు, అన్ని వార్డుల నందు స్వచ్ఛ ఆటో లను పరిశీలించి డోర్ టు డోర్ ఇంటింటికి వెళ్లి 100% చెత్త సేకరించాలని సూచించారు, రోడ్లకు ఇరువైపులా ఉన్న గార్బేజిను మరియు ప్లాస్టిక్ ను ఎప్పటికప్పుడు తీసివేసి పరిశుభ్రంగా ఉంచాలని సూచించినారు, ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ అనేది వాడకుండా ఉండాలని ప్రతి షాపు వద్ద మరియు హోటల్స్ లలో సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా నిషేధించాలని వాటిపైన స్పెషల్ టీముల వేసి జనాలకు అవగాహన కల్పించాలని సూచించినారు, ముఖ్యంగా ఉదయాన్నే హైవే మెయిన్ రోడ్ల నందు స్లీపింగ్ మిషన్స్ తో రోడ్ కి ఇరువైపులా ఉన్నటువంటి మట్టిని శుభ్రపరచాలని సూచించినారు, అదేవిధంగా పారిశుద్ధ సిబ్బందికి పి పి టి కిట్లు, ధరించారని చేతికి బ్లౌజులు ముఖానికి మాస్క్ కాళ్ళకి షఉ, అదేవిధంగా రేడియం స్టిక్కర్ జాకెట్టు ధరించాలని, సూచించినారు, ప్రతిరోజు ఉదయాన్నే శానిటేషన్ మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని, సిబ్బంది అందరూ ఉదయం 5.00 గంటల వరకు డ్యూటీలకు హాజరు అవ్వాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామచందర్, మరియు జవాన్లు పాల్గొన్నారు

## శుభమస్తు బ్యాంకెట్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, ఫిబ్రవరి 2, మేడ్చల్:**గాజుల రామారం డివిజన్ మహదేవ్ పురం నందు శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శుభమస్తు" బ్యాంకెట్ హాల్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాగు అనుగుణంగా ఇంట్లో శుభకార్యాలు నిర్వహించుకోలేని వారికి బ్యాంకెట్ హాల్ లు ఎంతగానోఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, జగద్గిరి గుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, నాయకులు మూసా ఖాన్, చిన్నా చౌదరి, మల్లేష్, శశిధర్, ఇమ్రాన్, అసిఫ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





